**66**

ఆట్టుడికినట్లు ఉడికిపోతోంది ఊరు మూడ్రోజుల్నుంచి. నీళ్ళ రేవులు ఖాళీ అయిపోయాయి. ఉన్న ఒకే ఒక్క ఎలిమెంటరీ స్కూలూ పిల్లలెవరూ రాకపోవడంతో మూసేసారు. టీచర్లు ఎవరూ ఇళ్ళల్లోంచి బయటకే రాలేదు. పెద్దవీధిలోని జనం చిన్న వీధికి, చిన్న వీధి జనం పెద్ద వీధికి రాకపోకలు లేవు. ఊరి బజారు మధ్యలో కాయగూరలూ, అరటిపళ్ళూ అమ్ముకునే వాళ్ళ కొట్లు లేవు. కిరాణా షాపులు తెరవలేదు. ఉన్న రెండు కాకా కాఫీ హోటళ్ళూ బంద్ అయిపోయాయి. అరగంటకో వార్త గాలి కంటే వేగంగా ఆ ఊళ్ళో చెలరేగుతోంది 'ఇదిగో పులి అంటే అదిగో తోక' అన్నట్లుగా ఉంది వాతావరణం. భయంతో ఆడాళ్ళంతా ఇళ్ళల్లోనే ఉండిపోయి బయటకు రాలేదు.

ఊరంతా శ్మశాన నిశ్శబ్దం తాండవ మాడుతోంది.

"ఇలా మరి కొన్ని రోజులూరుకుంటే ఊరు వల్లకాడయి పూరుకుంటుంది."

వాలుకుర్చీలో కూర్చుని నుదురు అరచేత్తో పాముకుంటూ అన్నాడు ఆనందరావు. అతని మాటలకు అక్కడ చుట్టూ మూగిన వాళ్ళంతా తలలు ఊపేరు.

"ఏదో ఒకటి వెంటనే చెయ్యాలి. లేకపోతే వాళ్ళు మరీ తెలివి మీరిపోతారు...." ఆనందరావు గుబురు మీసాల్లోంచి గొంతు కర్కసంగా పలికింది.

"మీరింత సేపు ఆలోసిత్తన్నారుగానిండీ. మీరు 'ఊఁ!' అనండి సాల్ను. ఆల్ల శవాలు తెల్లారేసరికి ఒక్కటీ మిగలకుండా సెర్లో తేల్తాయి."

మూగిన ఆ జనంలోంచి ఒకడు అరిచాడు ఉక్రోషంగా. అతని కళ్ళు నిప్పుల్లా మెరుస్తున్నాయి. అతని నల్లటి చర్మం మీద తడితడిగా మెరుస్తున్న చెమట బొట్లుబొట్లుగా క్రిందకు జారుతూ నల్లటి రాతిమీద నుంచి జారుతున్న మంచు బిందువుల్లా మెరుస్తున్నాయి.

ఆనందరావు కళ్ళతోనే అతన్ని వారించేడు.

"ఇప్పుడు సేయవలసింది సెర్లో సెవాల్ని తేల్చడవూ గాదు, శాల్తీలు ఎగరేయడవూ గాదు, ఉపాయంగా ఆల్లందర్నీ ఒక్క సోట సేర్చి మట్టి కరిపించటం."

ఆనందరావు గొంతులో తీవ్రత విని అక్కడున్న వాళ్ళకు ముచ్చెమటలు

రచన
యము ఉమామహేశ్వరరావు



పోసేయి. ఏం చేయాలన్నట్లు అతని వైపు చూసేరంతా.
"ఆల్లందర్నీ ఒక్క సోట సేర్చటం కలలో మాట. ఆల్లేం ఎర్రెదపలు గాదు, యవహారం యిలాగ ముదిరి పోయినాక పనం పిలిత్తె ఎవలూ రారు. ఒచ్చినా ఒకల్నొకల్లు పల్లా తన్నుకోడం, నరుక్కోడం మిగిలి పోద్ది."
మరొక్కడు గొంతు పెగల్చుకుని నెమ్మదిగా అన్నాడు ఆనందరావుతో. ఆనందరావుకు ఆ మాటలకు నవ్వొచ్చింది. పొట్ట ఊగుతూండగా కాస్సేపు విరగబడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత అన్నాడు—
"ముందు సూపు లేకుండా ప్రవర్తించబట్టే ఇంత వరకూ తెచ్చేరు యవ్వారాన్ని. మీ పేరుమీద నాలుగు ఖూనీలు జరిగిపోనాయి. ఎదవల్లారా! నోరుమూసుకుని ఇకనైనా సెప్పింది

యినండి....”

నవ్వడం ఆపి కసురుకున్నాడు ఆనందరావు. వాళ్ళు నోర్లు మెదప లేదు. నిశ్శబ్దంగా ఆనందరావు చెప్ప బోయే ప్లాను కోసం చెవుల్ని అప్ప జెప్పి వినసాగేరు.

చీమ చిటుక్కు-మన్నా వినిపించేంత నిశ్శబ్దం. సూది క్రింద పడితే విని పించే నిశ్శబ్దం. ఆ గది నిండా అప్పుడు నిశ్శబ్దమే రాజ్యమేలు తుండగా. వాలుకుర్చీలోంచి కొం చెం ముందుకు వంగేడు ఆనంద రావు ఏదో చెప్పడాని కుపక్రమిస్తూ.

* * *

“ఇప్పటికి నలుగుర్ని కుళ్ళ బొడిచే సేరు, ఇక లాభం లేదు. ఊరు కున్న కొద్దీ మిగతా వాళ్ళందర్నీ సంపి పోత్తారు. ఊరు వల్లకాడయి పూరుకుంటది, మనం సూపిస్తన్న మెతకదనమే ఆల్లకి లోకువైంది.” ఆవేశంగా అంటున్న ఎదటివాణ్ణి చూసి చిరాకు కలిగింది జగన్నా థంకు.

“దెబ్బకు దెబ్బ తీయడమే పరి ష్కారం అనుకుంటే, ఈపాటికే ఆ ముచ్చటేదో తీర్చుకోమని నేనే మీకు చెప్పి ఉండేవాడిని. నా సలహా లేకుండానే మీరు సేయవలసింది చేసేసారు. నా ఉద్దేశం మాత్రం అది గాదు. ఆర్థిక బలంలో, అంగ బలంలో మనది మైనార్టీ వర్గం. మెజార్టీ వాళ్ళది. ఆర్థికంగా బల మైన వాళ్ళు. ఈ సమస్యకు పర్మ నెంట్ పరిష్కారం కోసం ఆలో చించాలి మనం. ఇప్పుడిది ఆరం భం. కాని ఇదే అంతం కూడా కావాలి. శాశ్వతమైన పరిష్కారం కుదరాలంటే ఏదో ఒకటి ఆలోచిం చాలి. లేకపోతే మన బ్రతుకులు దినదిన గండం నూరేళ్ళాయుష్షు అయికూర్చుంటుంది....”

జగన్నాథం మాటలు విని ఎవ్వరూ పల్లెత్తు మాటనలేదు. సర్వం కోల్పోయి నిస్సహాయంగా రోది స్తున్న వాళ్ళకు మల్లే మౌనముద్ర దాల్చేరు. వాళ్ళ కళ్ళల్లో రగిలే ఆవేశం, వాళ్ళ కడుపుల్లో మండే ప్రతీకారం ఎప్పటికప్పుడు నిప్పు కణికలపై నీళ్ళు చల్లి చల్లార్చి నట్లుగా జగన్నాథం చల్లారుస్తు న్నాడు. ఒకళ్ళిద్దరు యువకుల్లో ఆగని ఆవేశం దాగనంటూ బయ టకు వచ్చింది.

“మన బ్రతుకులు మనయ్యి, తెల్లారి లేచి ఎవ్వరూ ఎవ్వర్నీ అడుక్కో- వడం లేదు. మనకున్న హక్కు-ల్ని ఉపయోగించుకుందాం. మనమూ మానవులుగా, రక్తమాంసాలతో పుట్టామని. పౌరుషం, ఆవేశం మనకూ ఉన్నాయని ఋజువు చేసు

కుందాం.... అంతేగాక. చెప్పుక్రింద పేనుల్లాగానూ, కుక్క కన్నా హీనంగానూ వాళ్ళు మనల్ని చూస్తుంటే ఊరుకోవాలా?" కాస్తో, కూస్తో, చదువుకున్న ఓ యువకుకి పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

కనుబొమలు అదురుతుండగా ఆవేశంగా పలికేడతను జగన్నాధంతో- "ఆవేశం పొందేముందు మనకున్న శక్తి కూడా మనం ఆలోచించాలా! నేను ఈ ఊళ్ళో పుట్టేను. ఇక్కడే పెరిగాను. జరుగుతున్న అన్యాయాలు యిప్పటివే కాదు. ఎన్నో ఏళ్ళనుంచి మనం పడుతూ వస్తున్నాము. అన్నిసార్లు అనుభవించి కూడా, ఎప్పుడో ఒకనాడు నీలాటి యువకుడు పిడికిళ్ళు బిగిస్తే, ఊరు ఊరంతా వచ్చి మన మీద పడేది. ఫలితంగా నాలుగైదు శవాలు తక్కువగాకుండా మనలో కనిపించేవి ఏం చెయ్యాల్రా మనం? అందుకే మనవాళ్ళు చేవ వుండి కూడా ఊరుకునే వాళ్ళు. ఇదిగో యిప్పుడు కూడా మీలాంటి యువకుల వల్లనే మళ్ళీ రాజుకుంది." జగన్నాధం చిరాకుగా. కోపంగా అన్నాడా యువకుడితో,

"అవును, వాళ్ళు ఊరుకున్నారు. ఊరి బయట పెట్టి, కుక్కల కన్నా హీనంగా చూస్తున్నప్పుడు ఏమీ చేతగాక నోరు మూసుకొని ఊరుకున్నారు. ఊరంతా త్రాగే మంచి నీళ్ళకు మనం నోరు చాపితే మన ల్నక్కడకు రానివ్వకుండా ఊరి బయట స్మశానం దగ్గరున్న నూతిలో నీళ్ళు మనల్ని వాడుకోమన్నప్పుడు నోరు ఎత్తలేదు. మనం బళ్ళో చదువుకుంటామంటే, మనకసలు చదువే అక్కర్లేదనీ, మనల్ని బడుల్లో అడుగు పెట్టనివ్వనప్పుడు చేతకాని వాళ్ళలా తలలూపాదు. కాని, యిప్పుడా పరిస్థితులు మార్చాలనీ, ఊళ్ళోని మంచినీళ్ళు, ఊరి మధ్య చదువుకునే బడీ మనకూ కావాలంటే అడ్డడానికి వాళ్ళెవరు? ఈ వూరు వాళ్ళ తాతగారిది కాదు. ఈసారి మాత్రం ఏదోటి తేల్చుకోవలసిందే." అంటున్న ఆ యువకుడిని తదేకంగా ఓసారిచూశాడు జగన్నాధం.

"ఏదైనా ఒక పనిని సాధించాలనుకున్నప్పుడు, ఆ పనిని మనకనుకూలంగా మలుచుకోవాలనుకున్నప్పుడు ఆవేశంతో కాకుండా, ఆలోచనతో ముందుకు పోవాలి. మీమీ ఆవేశాలు ఆపి చెప్పింది వినండి." జగన్నాధం చుట్టూ మూగారంతా. జగన్నాధం గొంతు సవరించుకున్నాడొక్కసారి.

ం ం ం

ఎమ్.ఎల్.ఏ. అహోబలరావు గారి విశాలమైన చావిడి అది. సాయంత్రం సమావేశం చూసు కొని వచ్చేసరికి చావిడిలో ఎదుర యినాడు ఆనందరావు. ఆనంద రావును చూడగానే

"ఎన్నాళ్ళయిందిరా నిన్ను చూసి.? రా! రా!" అంటూ ఆనందరావుని లోపలకు తీసుకెళ్ళి మెత్తటి సోఫా మీద కూర్చోబెట్టి తనూ కూర్చు న్నాడు అహోబలరావు.

అహోబలరావును ఎమ్.ఎల్.ఏ. గా నిలబెట్టి గెలిపించడంలో ఆనంద రావు కృషి చాలా వుంది. నిజానికి అతను ఎమ్. ఎల్. ఏ. అయి, మంత్రి అయినాక కూడా ఆనంద రావుకు యింతవరకూ ఏ సహా యమూ చేయలేక పోయినందుకు అహోబలరావుకూ మనస్సులో బాధగానే ఉంది. అందుక్కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకరాని కొయ్యిగా ఉండటమే!

కాస్సేపు ఆగి, తన ఊళ్ళోని సమస్య - ఇంత వరకూ జరిగింది, జరిపించింది కూడా ఒక్క విషయం కూడా వదిలిపెట్టకుండా మంత్రికి చెప్పేడు ఆనందరావు.

అన్నీ విన్న అహోబలరావు ఫక్కున నవ్వేడు.

"ఈ మాత్రం దానికి కాకి చేత కబు రంపినా, ఉత్తరం వ్రాసినా నేను చూసుకుందును గదా!" అన్నాడు.

"అది కాదు! ఇప్పటికే జరిగిన ఆ ఖూనీ కేసులు నా మీద గాని బనా యింపు జరిపిస్తారేమోనని........"

నీళ్ళు నమిలేడతను.

అహోబలరావు క్షణం సేపు ఆలో చించి "మరేం ఫర్వాలేదులే! ఈ విషయం సి.ఎమ్. వరకు రాకుండా నేను చూసుకుంటాను. నువ్వు కంగారుపడొద్దు. ఏదో ఒకటి రెండు కేసులు తిరిగి బనాయించి బొక్కల్లో వేయిద్దాం ఎదవలందర్నీ! రోగం కుదురుతుంది...."

ఆనందరావుకు ధైర్యం చిక్కిందా మాటలతో. ఆనందంగా ఊపిరి పీల్చుకుని లేచి నించున్నాడు,

* * *

"ఈ సమాజంలో బలహీన వర్గా లకు ఆ ఉపకారం చేస్తున్నాం, ఈ సదుపాయం కలిగిస్తున్నాం అని డప్పాలు కొట్టుకునే ఈ ప్రభుత్వం ఫలానా ఊళ్ళో బలహీనులు ఎన్నో అవస్థలు పడుతుంటే, ఊళ్ళోని ధనవంతుల కాళ్ళ క్రింద నల్లుల్లా నలిగిపోతూంటే ఏం చేస్తోంది? వాళ్ళ ఆవేదనలు, ఆక్రందనలు వినిపించలేదా?? వినిపించలేదూ అంటే ఈ ప్రభుత్వం ధనవంతుల

ప్రభుత్వం - నిరంకుశ ప్రభుత్వం'' అంటూ శాసన సభలో ప్రశ్నలతో మోత మోగించేసేడు మాజీ మంత్రీ, ప్రతిపక్ష నాయకుడూ అయిన సదాశివరావు.

అతని ధాటిని ఎవ్వరూ తప్పించుకో లేకపోయారు. అధికార పక్షం సభ్యులు గొడవ ప్రారంభించడంతో ప్రతిపక్షం మరీ రెచ్చిపోయింది. ఈలోగా అహోబలరావు లేచి ఏదో సమాధానం చెప్పబోయాడు. కాని ఆ ప్రయత్నం కొనసాగనివ్వలేదు ప్రతిపక్షం వాళ్ళు. కేకలు వేసు కున్నారు. అంతా సంత. శాపాలు, తిట్లు-విసుర్లు, కసుర్లుతో కాస్సేపు గడిచింది. తరువాత చర్యగా కుర్చీలు పైకి లేచేయి. ఆ తరువాత బల్లలూ లేచేయి. ఆ ప్రాంగణం అంతా కేకలతో. ధ్వనులతో మారుమోగి పోయింది. చివరకు స్పీకరు కలగ చేసుకుని సభను వాయిదా వేయ డంతో చాలా సేపటికి అంతా సద్దు మణిగింది.

అట్నుంచి అహోబలరావు, ఇట్నుంచి సదాశివరావు ఒకర్నొకళ్ళు తిట్టు కుంటూ - అరచుకుంటూ ఎవరిళ్ళకు వాళ్ళు కదిలేరు.

"ఇక లాభం లేదు. మేం ఇటు నుంచి 'యిండైరక్టు'గా ఏదోటి జరి పిస్తాం గాని, ముందు నువ్వ వెంటనే ఊరెళ్ళి వాళ్ళందర్నీ క్రూరంగా అణిచిపారెయ్! వాళ్ళకు పుట్టగతుల్లేకుండా చెయ్,! వెధవలు మినిష్టర్ని నన్ను వదిలేసి ఆ ప్రతి పక్షం వాడితో చేతులు కలుపుతారా? చూస్తాను. వాళ్ళెలా బతికి బట్ట కడతారో నేనూ చూస్తాను."

పళ్ళు పటపటా నూరి, ఆనంద రావుకు చెప్పవలసినదంతా చెప్పి పంపించేసేడు మంత్రి అహోబల రావు.

"మీరు చేతనైంది చేసెయ్యండి. కాని ఊరుకోవద్దు. వాళ్ళింకా ఏమైనా చేస్తే 'ఢిల్లీ' మనది. అక్కడి నుంచి స్పెషల్ ఆర్డర్లు తెప్పించి వాళ్ళంతు తేలుస్తాను. వెళ్ళండి."

కళ్ళ వెంబడి నిప్పులు రాలుస్తూ, జగన్నాధంకు పూర్తిగా హుషారిచ్చి, మరింత ధైర్యం నూరిపోసి. దగ్గ రుండి ట్రయిను ఎక్కించేసేడు సదాశివరావు.

అనుకోకుండా ఆనందరావు, జగ న్నాధం, ఒకేసారి ఆ ఊళ్ళో ప్రవేశించారు.

అది పల్లకాదుగా యిక పూర్తిగా మారేందుకు మంత్రులిద్దరూ చెరో ప్రక్క విసిరిన నిప్పురవ్వ మాత్రం రాజుకుంది.

అంతే!........